క్లుప్తంగా

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం అందిస్తున్న ఫొటోగ్రాఫర్లు

గోదావరిఖనిటౌన్: ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మృతిచెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్, విపంచి వీడియో విజన్ నిర్వాహకుడు గాలి సతీష్‌కుమార్ కుటుంబానికి హైదరాబాద్‌కు చెందిన ఎడిట్ పాయింట్ ఫొటోగ్రఫీ సంస్థ, తోటి ఫొటోగ్రాఫర్ల సహకారంతో సోమవారం రూ.30వేల నగదును అందజేశారు. ఫొటోగ్రాఫర్లు మొలుగూరి వెంకటేశ్‌గౌడ్, బుర్ర రాజయ్యగౌడ్, దబ్బెట శంకర్, మోత్కు రవి, ఏదులాపురం సుధీర్‌బాబు, రాజుగౌడ్, శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై విచారణ



రాఘవాపూర్‌లో తాగునీటి సరఫరా తీరుపై ఆరా తీస్తున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: రాఘవాపూర్ గ్రామంలో తాగునీటి సరఫరా సరిగా జరగడం లేదంటూ అందిన ఫిర్యాదు మేరకు సోమవారం అధికారులు విచారణ చేపట్టారు. అవసరమైన మేర నీటి సరఫరా జరిగిందని నిర్ధారించారు. ఇంటికి అతి సమీపంలోనే పబ్లిక్ బోర్‌వెల్ కూడా అందుబాటులో ఉందన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సతీష్ తెలిపారు. ఎంపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులున్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుంపుల చెక్‌పోస్టు వద్ద సోమవారం ఎస్సై జి.అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. జమ్మికుంట నుంచి గుంపుల మీదుగా కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ వైపునకు వెళ్లే పలు వాహనాలను ఆపారు. ఎలాంటి అనుమతి లేని పలు వాహనాలకు జరిమానా విధించారు.

ప్రైవేట్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు

జూలపల్లి: మండల కేంద్రంలోని న్యూబ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ప్రాముఖ్యం, విలువలు అవగాహన కల్పించారు. బహుమతులు అందజేశారు. ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో అలరించారు. కరస్పాండెంట్ సత్యం, ఉపాధ్యాయులున్నారు.

నేడు నీటి సరఫరాకు అంతరాయం



గౌతమినగర్‌లో తాగునీటి పైపులైన్‌కు సాగుతున్న మరమ్మతు పనులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లో కార్పొరేషన్ తాగునీటి పైపులైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. పైపులైన్ మరమ్మతుల అనంతరం గౌతమినగర్, మాతంగికాలనీ, ప్రగతినగర్ ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరుగుతుందన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



గోదావరిఖని: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: బీఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి ఎండీ హఫీజుద్దీన్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్, నాయకులు నజీముద్దీన్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం: అంతర్గాం మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ గౌస్‌పాషా, దాసరి నంబయ్యతోపాటు వంద మంది సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా.. రామగుండం ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతర్గాం మండల ఇన్‌చార్జి పెండ్రు హన్మాన్‌రెడ్డి, దీటి బాలరాజు, మస్కం శ్రీనివాస్ తదితరులున్నారు.

అటెన్షన్ ప్లీజ్



ఎప్పుడు పడిపోతాయో ఏమో..

కమాన్‌పూర్: గుండారం శివారులోని 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి కమాన్‌పూర్, రామగిరి మండలం కల్వచర్లలోని 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎండాకాలంలో గాలివానలకు విద్యుత్ స్తంభాలు పడిపోతే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. పనులు చేపడుతున్న సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకం పనులు చేపడుతున్నారని పలుమార్లు ప్రజలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.



కనుల పండువగా శకటోత్సవం

జూలపల్లి: పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శకటోత్సవం కనుల పండువగా నిర్వహించారు. నాలుగు గ్రామాలకు చెందిన రైతులు తమ ఎడ్ల బండ్లను అలంకరించి ఆలయం ఉన్న గుట్ట చుట్టూ ఎడ్ల బండ్లతో ప్రదక్షిణ చేశారు. ఆలయంలో స్వామికి మొక్కులు చెల్లించారు. ఆలయ ఈవో సదయ్య, సిబ్బంది, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



బావిలో వేస్తున్న బోరు

సాక్షి స్పందన

కమాన్‌పూర్(మంథని): గుండారం గ్రామంలో తాగునీటికి తిప్పలు అనే కథనం సోమవారం ప్రచురితం కావడంతో.. స్పందించిన అధికారులు గ్రామంలో తిరిగి తాగునీటి సమస్యను తెలుసుకున్నారు. గ్రామానికి తాగునీటి సరఫరా చేసే ఓపెన్‌వెల్ బావిలో పూడిక తీయించి సైడ్ బోర్లు వేయిస్తున్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇళ్లలోకి వచ్చే తాగునీటి పైపులైన్‌కు ఎవరైనా విద్యుత్ మోటార్లు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశీలించిన వారిలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు శ్రీనివాస్, పూర్ణచందర్, డీఈ ప్రసాద్, ఏఈలు మధు, వంశీ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో శేషయ్యసూరి, గ్రామ ప్రత్యేక అధికారి సూధాటి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

జ్యోతినగర్: భూమాతను కాలుష్య కోరల నుంచి విముక్తి కల్పించే సంకల్పంతో ధరిత్రి దినోత్సవాన్ని జరుపుకున్నారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలో శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి ఆదేశాల మేరకు ఎన్టీపీసీ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో విశ్వభారతి విద్యాసంస్థల యాజమాన్యంతో సంయుక్తంగా వికాస తరంగిణి కార్యకర్తలు, విద్యార్థులు ఉమామహేశ్వర సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి మేడిపల్లి సెంటర్ వరకు ప్రధాన రహదారి గుండా పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. చెప్యాల కేశవరావు, కృష్ణమనేని సత్యనారాయణరావు, పొన్నమనేని సతీష్‌రావు, వికాస తరంగిణి బాధ్యులు కొలిపాక శ్రీధర్, పుల్లూరి దీపిక, చెప్యాల అంజలి, చెప్యాల శ్రీపతిరావు, వాల రాజ్యం, వాల శారద, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వికాస తరంగిణి విద్యార్థులు

ఉపాధి కూలీల వేతనాలు నేరుగా ఖాతాల్లోనే జమ

రామగుండం: ఉపాధిహామీ కూలీల వేతనాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తుందని, డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ఆర్థిక విప్లవం సాధించిందని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి అన్నారు. సోమవారం అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట, రాయదండి గ్రామాల్లో ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. గతంలో ఉపాధి కూలీలకు చెల్లించే వేతనాలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జమ చేయగా.. రాష్ట్ర ప్రభుత్వం వేతనాల చెల్లింపుల్లో జాప్యం చేస్తుండడంతో కేంద్ర ప్రభుత్వమే ఉపాధి కూలీల ఖాతాల్లో నేరుగా జమ చేస్తోందన్నారు. భవిష్యత్తులో ఉపాధిహామీ పథకంలో పెను మార్పులు జరగనున్నాయని, గ్రామీణ కూలీలకు మరింత ఉపాధి భద్రత కలగనుందని అన్నారు. బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడు బాణాల స్వామి, తోట కుమారస్వామి, బర్పటి నారాయణ, పైడిపల్లి విజయ్‌గౌడ్, ఓదెలు, మార్త అజయ్, మనోజ్, సాయికుమార్, అశోక్, సాగర్, శేఖర్ తదితరులున్నారు.



ఉపాధి కూలీలతో కందుల సంధ్యారాణి

ఉపాధిహామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల శివారులో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం ఎంపీడీవో ఎంఏ అలీం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించారు. ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉదయం 6–10 గంటల వరకు పనులను కొనసాగించి ఇంటికి వెళ్లాలని సూచించారు. ఉపాధి కూలీలు ఉప్పు, చక్కెర, నిమ్మకాయలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంట తెచ్చుకోవాలని, నాలుగు గంటల పని సమయంలో ప్రతి గంటకు గరిష్ఠంగా పది నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. బ్రాహ్మణపల్లి నర్సరీని సందర్శించి పెరిగిన గడ్డిని తొలగించి షిఫ్టింగ్, గ్రౌండింగ్ చేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గొల్లవాడ పైపులైన్ ప్రైవేట్ భూమి నుంచి వేసేందుకు యజమానితో మాట్లాడి పది ఫీట్ల లోతు నుంచి లైన్ వేసేందుకు ఒప్పించామన్నారు. పైపులైన్‌తో గొల్లవాడ, బ్రాహ్మణపల్లి గ్రామాల ప్రజలకు లాభం చేకూరుతుందని అన్నారు. ఈజీఎస్ ఏపీఎం రమేశ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.



జాబ్‌కార్డులను పరిశీలించిన ఎంపీడీవో అలీం

బాధ్యతల స్వీకరణ

ఓదెల: ఉపాధిహామీ పథకం మండల ఏపీవోగా శ్వేత బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో తిరుపతి సోమవారం తెలిపారు. ఇంతకుముందు ఏపీవోగా పని చేసిన రమేశ్ అనారోగ్యంతో సెలవుపై వెళ్లారు. శాఖాపరమైన పనులు కొనసాగించేందుకు శ్వేతకు బాధ్యతలను అప్పగించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

గంజాయికి అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ సుబ్బారెడ్డి సూచించారు. సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన గంజాయి, కల్తీ కల్లు తాగడంతో ప్రాణం పోతుందనే పోస్టర్‌ను సోమవారం సీఐ సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రస్తుతం గంజాయికి ఎక్కువగా బానిసవుతున్నారని అన్నారు. ఎస్సై శ్రావణ్‌కుమార్, ఏఎస్సై మాజర్, కానిస్టేబుళ్లున్నారు.

బీపీఎల్ భూముల్లో పరిశ్రమల స్థాపనకు కృషి

రామగుండం: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఉమ్మడి రామగుండం మండల పరిధిలో నాలుగు దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న బీపీఎల్ భూముల్లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తారని, ఇప్పటికే రామగుండంలో నూతన విద్యుత్ కేంద్రం స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ సతీమణి మనాలిఠాకూర్ అన్నారు. సోమవారం అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలను కలిసి కష్టసుఖాలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, అధికార ప్రతినిధి మడ్డి తిరుపతిగౌడ్ తదితరులున్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్

సంక్షిప్త వార్తలు

కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరందించాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరందించాలని సీఐటీయూ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమం కోసం రూ.కోట్ల ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా.. ఆర్జీ–2 ఏరియాలోని కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. సీఐటీయూ ఆర్జీ–2 ప్రెసిడెంట్ వినయ్, నాయకులు ప్రవీణ్, సంపత్‌కుమార్, శ్రావణ్, రామ్‌ప్రసాద్, సారంగపాణి, వెంకటనర్సయ్య, నాగరాజు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి మాజీ కార్మికుడికి సన్మానం

రామగిరి: లద్నాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి మాజీ కార్మికుడు అద్దూరి రాజయ్యను సెంటనరీ కాలనీ మహేంద్రభవన్‌లో సోమవారం ఏఐటీయూసీ నాయకులు సన్మానించారు. వారు మాట్లాడుతూ.. గతంలో రాజయ్య సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో క్రీడల్లో పాల్గొని క్యారమ్స్‌లో నాలుగుసార్లు కోల్ ఇండియాకు ఆడారన్నారు. మేడ్చల్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మొదటి స్థానం సాధించారని అన్నారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీరావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రాంచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సీరెడ్డి, నాయకుడు ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త పాటుపడాలి

యైటింక్లయిన్‌కాలనీ: ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ ఏరియాలోని బూత్ ఏజెంట్లు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. డివిజన్ అధ్యక్షుడు మార్క రాజు సభ్యులు పాల్గొన్నారు.

వంశీకృష్ణను గెలిపించాలి

రామగిరి: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. సోమవారం కల్వచర్ల హనుమాన్ ఆలయంలో ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, నాయకులు గంట వెంకటరమణారెడ్డి, ఎండీ మంజూర్, కోట్ల సందీప్, దేవ రామస్వామి, వేము కనకయ్య, ముచ్చకుర్తి శ్రీనివాస్, ఆసం రాజు, కన్నూరి సంపత్, రొడ్డ సంపత్, యాట సందీప్, బూడిద రాజేందర్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని..

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అనే నినాదంతో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం రామగుండం కార్పొరేషన్‌లోని మూడో డివిజన్ 49వ బూత్ ప్రాంతంలో ఇంటింటా తిరిగారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని, నరేంద్ర మోదీని మూడోసారి ప్రధాన మంత్రి చేయాలని ఎన్టీపీసీ రామగుండం మండలం ఇన్‌చార్జి నరహరి అన్నారు. మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్ నాయకులు శ్రావణ్, సిలివేరి అంజి, జూల విజయ్, తిరుపతి సత్యనారాయణ, దబ్బెట కమలాకర్, సాయి పాల్గొన్నారు.

నిజాయితీగా ఓటేస్తాం



వెన్నంపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

కాల్వశ్రీరాంపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రలోభాలకు తావివ్వకుండా నిజాయితీగా ఓటేస్తామని సోమవారం వెన్నంపల్లి గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ జాహెద్ పాషా నేతృత్వంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిచారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, డీటీ ధీరజ్, ఆర్‌ఐలు ఉదయశ్రీ, నర్సింగం, పంచాయతీ కార్యదర్శులు అమ్జద్, రాజ్‌కుమార్, మంగారెడ్డి, శైలజ, సౌందర్య, భాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ కార్యకర్తలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

భద్రాచలంకు హనుమాన్ స్వాములు



ఆధ్యాత్మికం

ఓదెల: గ్రామాల్లోని హనుమాన్ స్వాములు భద్రాచలం వెళ్తున్నారు. సోమవారం ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లోని పలు గ్రామాల నుంచి సింగరేణి రైలు ద్వారా భద్రాచలం తరలివెళ్లారు. గతంలో కొండగట్టుకు వెళ్లి దర్శనం చేసుకొని మాల విరమణ చేసేవారు. ప్రస్తుతం సింగరేణి రైలు ద్వారా నేరుగా భద్రాచలంకు వెళ్లి దర్శనం చేసుకొని విరమణ చేస్తున్నారు. ప్రస్తుతం ఎండలను సైతం లెక్క చేయకుండా కుటుంబ సభ్యులతో వెళ్తున్నారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి నడుస్తున్న సింగరేణి రైలులో నిత్యం భక్తులు కనబడుతున్నారు.

పాదయాత్రగా కొండగట్టుకు..



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి శ్రీచిలుకల రామేశ్వరాలయం నుంచి సోమవారం వేకువజామున హనుమాన్ స్వాములు చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ పాదయాత్రలో రాయదండి గ్రామానికి చెందిన శ్రీరామభక్త హనుమాన్ బృందం స్వాములున్నారు.

హనుమాన్ భక్తులకు అన్నదానం

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సోమవారం హనుమాన్ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు దారవోయిన నర్సింహయాదవ్ ఏర్పాటు చేశారు. స్వాములు ఆలయ ఆవరణలో ప్రత్యేక భజన, పూజ కార్యక్రమం నిర్వహించి మొక్కులు చెల్లించారు. నర్సింహయాదవ్ మాట్లాడుతూ.. పది రోజులుగా హనుమాన్ స్వాములున్న గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి ఉన్నారు.

పూజల్లో పాల్గొన్న శ్రీనుబాబు



మంథని: మంథని మున్సిపల్ పరిధిలో పలు పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పెంజేరుకట్ట దేవాలయంలో జరిగిన పూజలో పాల్గొని హనుమాన్ స్వాములతో మాట్లాడారు. లక్ష్మీపూర్ గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బొడ్రాయి దాతకు సన్మానం



సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్న పూసాలలో భూలక్ష్మి, బొడ్రాయి సహిత మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన దాతను సోమవారం ఘనంగా సన్మానించారు. వలస నీలయ్య తల్లిదండ్రులు వలస కాంతమ్మ–వీరేశంల జ్ఞాపకార్థం రూ.1.20లక్షలతో విగ్రహాలు, ప్లాటుఫారం గ్రానైట్‌తో సొంత ఖర్చులు చెల్లించి విజయవంతానికి సహకరించినందుకు పద్మశాలీ కుల సంఘం సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. వలస భాస్కర్, పెగడ అంజనేయులు, పెగడ కిషన్, పూసల ప్రభాకర్, వలస రాజమౌళి, నల్ల ప్రసాద్, నల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ మరమ్మతు పనుల పరిశీలన

రామగిరి: లద్నాపూర్ గ్రామంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతు పనులను సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ జి.శ్రీనివాస్, గ్రిడ్ ఈఈ పూర్ణచందర్ పరిశీలించారు. కొన్ని రోజుల క్రితం కల్వచర్ల నుంచి ఆదివారంపేట వరకు జరుగుతున్న ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణ పనుల్లో మిషన్ భగీరథ పైపులైన్లు ధ్వంసమయ్యాయి. గ్రామాల్లో తాగునీటి సమస్యలున్నాయని, వెంటనే మరమ్మతు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. ఎంపీవో సమ్మిరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ దృష్టికి తీసుకెళ్లగా.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించడంతో పనులు నిర్వహిస్తున్నారు. సోమవారం అధికారులు పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో శైలజారాణి, ఏఈ శృతి, పంచాయతీ కార్యదర్శి పోచం తదితరులు పాల్గొన్నారు.



లద్నాపూర్‌లో పనులు పరిశీలిస్తున్న అధికారులు

ఏఐఎస్ఎఫ్‌లో చేరిన విద్యార్థి నాయకులు

ముత్తారం: మండలానికి చెందిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు సోమవారం ఏఐఎస్ఎఫ్‌లో చేరారు. పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రేణిగుంట్ల ప్రీతమ్ కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ప్రీతమ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముత్తారం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ముత్తారం మండల కన్వీనర్‌గా మేదరి కుమార్, మామిడాల సిద్దార్థ, ఉపాధ్యక్షుడిగా మడిగే సాయికుమార్, కోశాధికారిగా నరేండ్ల విఘ్నేష్, సహాయ కార్యదర్శిగా సొల్లు సృజన్, కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. అభిరామ్, సాయి, మణిదీప్, సుజల్, అజయ్, వినోద్, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన



ఓడెడ్‌లో కళాకారుల ప్రదర్శన

ముత్తారం: ఓడెడ్‌లో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఓటు వినియోగం, ప్రాముఖ్యంపై తమ ప్రదర్శనలతో స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతపై తమ ఆటపాటలతో వివరించారు. కళాకారులు జనగమ రాజనర్సు, ఇదునూరి పద్మ, బుర్ర శంకర్‌గౌడ్, కొండ్ర వెంకన్నగౌడ్, సలేంద్ర రాజన్న, చిన్న రమ, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక పాల్గొన్నారు.

అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టాలి

రామగుండం: అవినీతి అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టి మతతత్వ రాజకీయాలు చేస్తున్న కేంద్రానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరముందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు నంది రామయ్య పిలుపునిచ్చారు. సోమవారం మార్క్సిస్టు వ్లాదిమర్ ఇల్విచ్ ఉల్యనోవ్ లెనిన్ జయంతి రోజు ఎంఎల్ పార్టీ ఆవిర్భావ వేడుకలను రామగుండం పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించగా.. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్క్స్, ఏంగెల్స్ సిద్ధాంతాన్ని అత్యంత ప్రతిభావంతంగా ఆచరణకు జోడించి, ప్రపంచంలో తొలి సోషలిస్టు విప్లవం సాధించిన మహానేత లెనిన్ అంటూ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. పార్టీ ప్రతినిధులు గుజ్జుల సత్యనారాయణరెడ్డి, గుమ్మడి వెంకన్న, జాడి దేవరాజ్, ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, కోడిపుంజుల లక్ష్మి, పెండ్యాల రమేశ్, కట్ట తేజేశ్వర్, కొట్టె తిరుపతి, తూళ్ళ శంకర్, మార్త రాధ, రమాదేవి, మాటేటి పోశం, వేముల లక్ష్మణ్ తదితరులున్నారు.